కంటి ఆపరేషన్లకు చర్యలు : కలెక్టర్

భీమవరం:జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా నమోదైన శుక్లాల ఆపరేషన్లను సకాలంలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం అవసరమని కలెక్టర్ పి.ప్రశాంతి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డిని కోరారు. శనివారం విజయవాడ సిఎస్ కార్యాలయం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష, మహిళా శిశు సంక్షేమం, విద్యార్థుల గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్, బాల్య వివాహాల నివారణ, నాడు నేడు, జగనన్నకు చెబుదాం అంశాలపై వివిధ కార్యదర్శులతో కలిసి కలెక్టర్లు, జెసిలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ నుండి కలెక్టర్ పి.ప్రశాంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సురక్ష క్యాంపుల ద్వారా శుక్లాల ఆపరేషన్లకు సుమారు 2,586 కేసులు నమోదయ్యాయన్నారు. తాడేపల్లిగూడెం, తణుకులో మాత్రమే రెండు ఏరియా ఆసుపత్రులున్నాయని, పాలకొల్లు లయన్స్ క్లబ్ కంట్రోల్లో ఉన్న ఆసుపత్రుల నుండి కూడా సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు.

విజ్ఞానం, వినోదం రెండూ ముఖ్యమే

ఎపి నిట్ రిజిస్ట్రార్ దినేష్‌శంకర్‌రెడ్డి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

విద్యార్థుల మనోవికాసానికి విజ్ఞానంతోపాటు వినోదం కూడా ముఖ్యమేనని ఎపి నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్‌శంకర్‌రెడ్డి తెలిపారు. ఎపి నిట్‌లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న టెక్రియా-2023 ఆరంభ్ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా దినేష్ శంకర్‌రెడ్డి మాట్లాడుతూ విభిన్న ఆలోచనలు ప్రతి విద్యార్థి జీవితంలో భాగం కావాలని, అవి వారి వ్యక్తిత్వానికి మెరుగులు దిద్దడంతోపాటు చుట్టుపక్కల ఉన్నవారికి ఒక ధర్మ మార్గం చూపేలా ఉండాలని అన్నారు. శాస్త్రవేత్తలు ఒక గొప్ప వైజ్ఞానిక ప్రాజెక్టు కోసం ఏళ్ల తరబడి అంకితభావంతో పని చేస్తారని వారి స్ఫూర్తితో విద్యార్థులు ప్రయోగాలకు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఆవిష్కరణలు ఊపిరిపోసుకుంటాయని వివరించారు.

ఆకట్టుకున్న స్టార్టప్ ఎక్స్‌పో

సంస్థలోని ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జిఆర్‌కె.శాస్త్రి పర్యవేక్షణలో నిర్వహించిన స్టార్టప్ 20 ఎక్స్‌పో 2024 కార్యక్రమం ఆహూతులను ఎంతగానో ఆకట్టుకుంది. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 17 ఇంజినీరింగ్ కళాశాలల నుంచి మొత్తం 75 టీములు తమ ప్రాజెక్టులను ప్రదర్శించాయి. వీటిలో ఐదు ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. గతేడాది నిర్వహించిన కార్యక్రమానికి 14 ఇంజినీరింగ్ కళాశాలల నుంచి 36 టీమ్‌లు రాగా ఈ ఏడాది వాటికి రెట్టింపు స్థాయిలో ప్రాజెక్టులు రావటం విశేషం.

మైమరిపించిన ప్రదర్శనలు

నిట్ విద్యా సంస్థలోని ఎనిమిది ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ అసోసియేషన్స్, 17 క్లబ్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించిన వివిధ రకాల ప్రదర్శనలు చూపరులను మైమరిపించాయి. ఆయా ప్రదర్శనలను, ప్రాజెక్టులను గూడెం చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఎంతో ఆసక్తిగా తిలకించి, వాటి వివరాలు, అవి పనిచేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీన్‌లు, విభాగాధిపతులు, ఆచార్యులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న రిజిస్ట్రార్

పలుచోట్ల వర్షం

ప్రజాశక్తి - ఆచంట

మండలంలో శనివారం వర్షం కురిసింది. కందరవల్లి గ్రామంలో రహదారి నీట మునిగింది. దీంతో స్థానికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు వర్షంలో తడవడంతోపాటు ఆ నీటిలో నుంచి వెళ్లేందుకు నానావస్థలు పడ్డారు. కరుగోరుమిల్లి, భీమలాపురం, వల్లూరు, పెనుమంచిలి, ఆచంట వేమవరం తదితర గ్రామాల్లో ఒక మోస్తరు వర్షం కురిసింది.

అత్తిలి: మండలంలో శనివారం విస్తారంగా వర్షం కురిసింది. అత్తిలి, మంచిలి, తిరుపతిపురం, ఉనికిలి, కొమ్మర, ఆరవల్లిలో పాటు వర్షం కురిసింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి.

కందరవల్లిలో నీట మునిగిన రహదారి

త్వరలో జిల్లాలో సిఎం జగన్ పర్యటన

ఏర్పాట్లకు అంతా సిద్ధంగా ఉండాలి - జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

ఈ నెలలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జిల్లాలో పర్యటించనున్నారని, ఈ నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లకు చర్యలు తీసుకుని సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఏ మండలంలో ముఖ్యమంత్రి పర్యటించినా అధికారులు సిద్ధంగా ఉండేలా కార్యాచరణ రూపొందించాలని చెప్పారు. స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికలు, రీసర్వే, దీపావళి పండుగకు ముందస్తు జాగ్రత్తలు తదితర అంశాలపై కలెక్టర్ ప్రశాంతి సంబంధిత డివిజన్, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సార్వత్రిక ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సమిష్టిగా పని చేయాలన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలు, వార్డులను గుర్తించి ఒక నివేదికను తయారు చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా ఓటర్లను ప్రలోభ పెట్టే కార్యక్రమాలు జరగకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. గత సార్వత్రిక ఎన్నికలు, స్థానిక ఎన్నికల్లో ఘర్షణలు, నమోదైన పోలీసు కేసులు, నగదు సీజ్ చేసిన కేసులు తదితర అంశాలపై రికార్డులను పూర్తిగా పరిశీలించి ఒక నివేదికను సిద్ధం చేసుకోవాలన్నారు. సంబంధిత ఆర్‌డిఒలు పోలింగ్ సామగ్రి నిల్వ ఉంచేందుకు స్టోరేజీ పాయింట్లు, డిస్ట్రిబ్యూషన్, శిక్షణ నిర్వహణకు వీలుగా ఉండే భవనాలను గుర్తించాలని స్పష్టం చేశారు.

1174 మందికి పట్టాల మంజూరుకు సిద్ధం చేయాలి

లంక భూములు, అసైన్డ్ భూములు, శ్మశాన భూములకు సంబంధించిన రికార్డులను పునఃపరిశీలించాలని కలెక్టర్ చెప్పారు. యలమంచిలి, ఆచంట, పెనుగొండ మండలాల్లో గోదావరి లంక భూములు సంబంధించి 818 ఎకరాలు 'సి' క్లాస్ నుండి 'బి' క్లాస్‌కు మార్చి 1,174 మందికి పట్టాలు మంజూరు చేయడానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ జరుగుతుందన్నారు.

30 నాటికి మూడో దశ రీసర్వే పూర్తి చేయాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. రీసర్వే ప్రక్రియకు హాజరుకాని రైతులకు నోటీసులు పంపాలని, వారి సమక్షంలోనే రీసర్వే జరగాలని అన్నారు. రీసర్వే ఉపయోగాల గురించి రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 30వ తేదీ నాటికి మూడో దశ రీసర్వే పూర్తి చేయాలన్నారు.

నిబంధనలు పాటించకపోతే దుకాణాలు సీజ్

దీపావళి మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. నిబంధనలకు ఎవరైనా విరుద్ధంగా ప్రవర్తిస్తే సీజ్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి, నరసాపురం ఆర్‌డిఒ ఎం.అచ్యుతఅంబరీష్, డిప్యూటీ కలెక్టర్లు రాగడ మణి, బిఎస్‌ఎన్.రెడ్డి, డిప్యూటీ ట్రెయినీ కలెక్టర్ కానాల సంగీత్ మాధుర్, సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామప్రసాద్, డిఎస్‌ఒ ఎన్.సరోజ, జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డిఎంహెచ్‌ఒ డాక్టర్ డి.మహేశ్వరరావు, హౌసింగ్ పీడీ డాక్టర్ ఆర్‌సి.ఆనంద్‌కుమార్, డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్‌ఎస్.వేణుగోపాల్, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, ఎఎస్‌ఒ ఎం.రవిశంకర్, డ్వామా పీడీ ఎస్‌టివి.రాజేశ్వరరావు, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రామభద్రరాజు పాల్గొన్నారు.

15న ప్రజారక్షణ భేరి సభను విజయవంతం చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - అత్తిలి

విజయవాడలో ఈ నెల 15న ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలో రేలంగి, కె.సముద్రపుగట్టు, అత్తిలి, మంచిలి గ్రామాల్లో ప్రజారక్షణ భేరి ప్రచార జాతాను మండల కన్వీనర్ కె.రాంబాబు, నేతలు స్వాగతం పలికారు. జోరు వర్షంలో ప్రచార జాతా సాగింది. ఈ జాతాలో జిల్లా నాయకులు ఆకుల హరేరామ్, నేతలు బత్తుల విజయకుమార్, ధర్మేంద్ర, ఎం.సురేష్, పంపన లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పెనుమంట్ర: సిపిఎం ప్రజా రక్షణ భేరి ప్రచార యాత్ర శనివారం మండలంలో సాగింది. నత్తా రామేశ్వరం, మాముడూరు, పొలమూరు, పెనుమంట్ర, భట్లమగుటూరు, ఆలమూరు, మార్టేరు మీదుగా సాగింది. పలుచోట్ల సిపిఎం జిల్లా నేత ఆకుల హరేరాం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి తిరుమల, తోట శ్రీను, పోతు శ్రీను, పి.నాగేంద్ర, శివగణేష్, కె.నరేష్, కేతా ప్రమోద్ పాల్గొన్నారు.

భీమవరం: ధరలను అదుపు అదుపు చేయకుండా.. నిరుద్యోగం పెంచడమే కాకుండా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిజెపి, వైసిపిలను గద్దె దింపాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వాసుదేవరావు పిలుపునిచ్చారు. సిపిఎం ప్రజారక్షణ భేరి ప్రచార యాత్ర శనివారం పట్టణంలో సాగింది. లంకపేట, ప్రకాశం సెంటర్, మావుళ్లమ్మ సెంటర్, మున్సిపల్ కాలనీ, వైఎస్ఆర్ కాలనీల మీదుగా జాతా సాగింది. ఈ సందర్భంగా వాసుదేవరావు, జిల్లా కమిటీ సభ్యులు జవ్వాది శ్రీనివాస్ మాట్లాడుతూ వెంటనే టిడ్కో ఇళ్ల పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి.కళ్యాణి, ఎం.వైకుంఠరావు, షేక్ వలీ, బి.చైతన్యప్రసాద్, డి.త్రిమూర్తులు, బి.శ్రీరాములు, భార్గవ పాల్గొన్నారు.

భీమవరంలో

తణుకు రూరల్: రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి విష కౌగిలి నుండి వైసిపి, టిడిపి, జనసేన బయటకు వచ్చి రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి.ప్రతాప్ అన్నారు. శనివారం ప్రజారక్షణ భేరి జిల్లా యాత్ర కప్పల వెంకన్న, మున్సిపల్ కార్యాలయం, నరేంద్ర, వెంకటేశ్వర, వేల్పూర్, రేలంగి సెంటర్ల మీదుగా సాగింది. ఈ సందర్భంగా ప్రతాప్, అజయకుమారి, కామన మునిస్వామి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గార రంగారావు, గుబ్బల గోపీ, పి.శ్రీను, నాగేంద్ర, పెద్దిరాజు, కడలి వీర్రాజు, నర్సింహారావు, వెంకటేశ్వరరావు, సత్తిబాబు పాల్గొన్నారు.

మొగల్తూరు: కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించకుండా పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జవ్వాది శ్రీనివాస్ విమర్శించారు. ప్రజారక్షణభేరి ప్రచార యాత్ర గాంధీబొమ్మ సెంటర్ మీదుగా సాగింది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి నేతలు చైతన్య ప్రసాద్, షేక్ వలీ ఆలపించిన గీతాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో యడ్ల చిట్టిబాబు, కొత్త విజయకుమార్, బజారు జట్టు కార్మికులు పాల్గొన్నారు.

నరసాపురం టౌన్: విజయవాడలో ఈ నెల 15న జరగనున్న ప్రజారక్షణ భేరి యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కవురు పెద్దిరాజు అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్, పంజా సెంటర్ తదితర ప్రధాన కూడళ్ల మీదుగా సాగిన ప్రచార జాతాలో ఆయన మాట్లాడారు. ఈ నెల ఏడో తేదీ సాయంత్రం ఆరు గంటలకు నరసాపురం అంబేద్కర్ రాష్ట్ర బస్సు జాతా సభను నిర్వహిస్తామని, సభలో సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ పి మధు, నాయకులు కొల్లాటి శ్రీనివాసరావు ముఖ్య వక్తలుగా ప్రసంగిస్తారన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడగా తెలగంశెట్టి సత్యనారాయణ, పొన్నాడ రాము, బూడిద జోగేశ్వరారవు, నోముల కొండ, పొగాకు నారాయణరావు పాల్గొన్నారు.

అత్తిలిలో..

ఆకివీడు పట్టణంలో అరాచకాలు అరికట్టాలి

ప్రజాశక్తి - ఆకివీడు

పట్టణంలో పెరుగుతున్న అరాచకాలను, ఆగడాలను అధికారులు వెంటనే అరికట్టాలని, లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు కూటమిగా ఏర్పడి ఉద్యమించాల్సి వస్తుందని అఖిలపక్షాల రౌండ్ టేబుల్ సమావేశం హెచ్చరించింది. ఇటీవల ముఠాకార్మికులపై జరిగిన దాడిపై శనివారం ప్రజాసంఘాల కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పలు సామాజిక సంస్థలతో సిఐటియు ఆధ్వర్యాన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు మండల కార్యదర్శి కె.తవిటి నాయుడు అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రౌడీ మూకల వల్ల సామాన్యులు రోడ్డు మీద తిరగలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యాలయంలో కూర్చున్న ముఠాకార్మికులపై అన్యాయంగా దాడి చేసిన తెలగపాముల యువకులపై ప్రభుత్వం కఠిన చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రకమైన విధానాలను ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. వైసిపి పట్టణ అధ్యక్షులు గుండా సుందరరామనాయుడు, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతి విజయ్, నగర పంచాయతీ కౌన్సిలర్ కట్ట రవీంద్రనాథ్ మాట్లాడుతూ కార్మికులపై దాడిని ఖండిస్తున్నామన్నారు. టిడిపి నాయకులు బొల్లా వెంకట్రావు, గంధం ఉమా సత్యనారాయణ మాట్లాడుతూ నాటుసారా, విచ్చలవిడిగా మద్యం విక్రయాల వల్లే యువకులు పెడదోవ పట్టి ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారన్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టిపెట్టాలన్నారు. అనంతరం సామాజిక న్యాయ సేవా సంఘం నిర్వాకులు డివి.రమణమూర్తి, జనసేన నాయకులు గవర అనిల్, తోట వాసు, ఐద్వా మండల అధ్యక్షురాలు డోకల లక్ష్మీ మాట్లాడారు. అనంతరం దీనిపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు లంక సూర్యారావు, న్యాయవాది సూరంపూడి ఆంజనేయులు, మన్నే సుబ్రహ్మణ్యం కుంకట్ల దానయ్య, ఎమ్‌డి అజ్మల్, జక్కీ అహ్మద్, ప్రజాసంఘాల నాయకులు డోకల రవి, బివి.వర్మ, బి.రాంబాబు, ఎస్.సూరిబాబు, డి.సత్యనారాయణ, పెంకి అప్పారావు, ముఠా కార్మికులు సత్యం, మణిపురి, జి.రాంబాబు, అప్పలనాయుడు, రమణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గోపాలన్

'శ్రీవాసవి'కి ఐఎస్‌ఒ పురస్కారం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

అవార్డు అందుకుంటున్న ప్రతినిధులు

అత్యున్నత ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు నాణ్యమైన విద్యను అందించడంలో నిర్ణీత ప్రమాణాలను పాటిస్తున్న కళాశాలలకు ఇచ్చే ప్రతిష్టాత్మక ఐఎస్‌ఒ సర్టిఫికేషన్ హోదాను శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాలకు మూడు విభాగాలకు సంబంధించి రావడం చాలా సంతోషంగా ఉందని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు తెలిపారు. శనివారం నిర్వహించిన ఈ సర్టిఫికేషన్ ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఐఎస్‌ఒ సర్టిఫికేషన్స్ ఆడిట్ సంస్థ హిమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రయివేటు లిమిటెడ్ అధినేత ఆలపాటి శివయ్య కళాశాల అధ్యక్ష కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు,పేరూరి బాల కాశయ్యకు సర్టిఫికెట్‌లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాల అందిస్తున్న ఆధునిక సాంకేతికత, అత్యున్నత ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు, క్యాంపస్‌లో పాటిస్తున్న పర్యావరణహిత కార్యక్రమాలు, విద్యుత్ ఆదా, ఉత్పాదక పద్ధతులను పరిశీలించన మీదట మూడు విభాగాల్లో ఐఎస్‌ఒ సర్టిఫికేషన్ ఇచ్చారన్నారు. కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, సుబ్బారావు మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం వారికి అవసరమైన వాటిని అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రత్నాకర్‌రావు, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ రాంబాబు, టెక్నికల్ డైరక్టర్ చక్కా అప్పారావు, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాధితి డాక్టర్ కుసుమ కుమారి పాల్గొన్నారు.

ఆక్వా రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది : కారుమూరి

ప్రజాశక్తి - కాళ్ల

ఆక్వారంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరావు అన్నారు. పెదఅమిరంలో ఆక్వా ఎక్స్ ఇండియా ప్రదర్శనను మంత్రి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్వా అభివృద్ధికి సిఎం జగన్ సిద్ధంగా ఉన్నారన్నారు. అమెరికాకు ఆక్వా ఎగుమతులు చేస్తే ఎక్కువ శాతం సుంకం విధిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దంతులూరి వేణు మూడేళ్ల నుంచి ఆక్వా ఎక్స్ ఇండియా ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం సెమినార్ నిర్వహించారు. ఈ మూడు రోజులు పాటు సెమినార్‌లో డాక్టర్ సికె మూర్తి ఆక్వా కల్చర్‌లో రొయ్యలు, చేపల అధిక ఉత్పాదనకు ఏ విధమైన నీటి నాణ్యత ప్రమాణాలు పాటించాలో వివరించారు. ఆక్వా కల్చర్‌కు విశిష్ట సేవలందించిన డాక్టర్ సికె. మూర్తిని సత్కరించారు. ప్రదర్శన నిర్వాహకులు దంతులూరి వేణు, సందీప్, సమీర్ పాత్ర, డాక్టర్ హరిబాబు పాల్గొన్నారు.

మంత్రి కారుమూరికి కృతజ్ఞతలు

ఐదేళ్లపాటు అక్రిడిటేషన్ ఉన్న విలేకరులకు ఐదు సెంట్ల భూమి కేటాయిస్తూ మంత్రివర్గం ఆమోదం తెలిపిందని మంత్రి కారుమూరి నాగేశ్వరావు అన్నారు. విలేకరులకు ఇంటి స్థలం కేటాయించి గృహ నిర్మాణంలో ప్రభుత్వపాత్ర ఉండేలా జగన్ మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు. అనంతరం విలేకరులు మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందజేశారు.

జీడి మామిడి పరిశోధనల సమీక్ష కమిటీ చైర్మన్‌గా జానకీరామ్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

డైరెక్టర్ జనరల్ భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసిఎఆర్) న్యూఢిల్లీ వారి ఉత్తర్వుల మేరకు జాతీయస్థాయిలో ఐసిఎఆర్ పరిధిలోని డైరెక్టర్ ఆఫ్ క్యాషు రీసెర్చ్ పుత్తూరు నేతత్వంలో ఐదేళ్లుగా జీడి మామిడి పంటపై జరుగుతున్న 14 అఖిలభారత సమన్వయ పరిశోధనా పథకాల ఫలితాలను సమీక్షించి రాబోయే వచ్చే ఐదేళ్లకు (2024-29) లక్ష్యాలను నిర్దేశించి అత్యున్నత కమిటీ క్యూఆర్టీ చైర్మన్‌గా డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉపకులపతి డా.జానకీరామ్ నియమితులయ్యారు. ఆయన నియామకం పట్ల రిజిస్ట్రార్ డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్ ఎఎస్.పద్మావతమ్మ, డీన్ హార్టీకల్చర్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ డి.వెంకటస్వామి, ఇతర అధికారులు, సిబ్బంది అభినందించారు.

కులం పేరుతో దూషించిన ఉపసర్పంచిపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి - భీమవరం

వీరవాసరం మండలం నవుడూరు గ్రామపంచాయతీ దళిత సర్పంచి నల్లమిల్లి వేణుకను కుల వివక్షతో దూషించిన అదే పంచాయతీ ఉపసర్పంచి బొట్టా మునీంద్రరావుపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు డిమాండ్ చేశారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో నవుడూరు సర్పంచిని క్రాంతిబాబు కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్‌డిఒ కె.శ్రీనివాసులురాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత సర్పంచి మాట్లాడుతూ గత నెల తొమ్మిదో తేదీన గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభం ముందు తనను 'ఈ కులం తక్కువ వాళ్లను కుర్చీ ఎక్కిస్తే మా మీద ఇలాగే ఎక్కేస్తారు' అంటూ అవమానించారన్నారు. దీనిపై ప్రశ్నించిన తనను తీవ్రంగా దూషించారని తెలిపారు. పదో తేదీన పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ బోర్డు సమావేశం జరిగిందని సర్పంచి కూర్చోవాల్సిన కుర్చీలో ఉపసర్పంచి కూర్చుని తనను అవమానించారని విమర్శించారు. పక్కన సాధారణ కుర్చీలో కూర్చోమని ఇబ్బంది పెట్టారన్నారు. ఆ సమావేశం ఎజెండా గురించి తనతో మాట్లాడకుండా కేవలం ఉప సర్పంచి ఏకపక్షంగా తీర్మానాన్ని ఆమోదించారన్నారు. పదేపదే 'నువ్వు కులం తక్కువ' అంటూ అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై రెండు పర్యాయాలు స్పందనలో ఫిర్యాదు చేశానని, ఈనెల 31న కేసు నమోదు చేశారని చెప్పారు. కానీ ఇప్పటి వరకూ చర్యలు తీసుకోలేదని వాపోయారు. తన చెక్ పవర్‌ని రద్దు చేయించి, నడి రోడ్డుపై నుంచోపెడతానంటూ ఉప సర్పంచ్ సవాల్‌చేస్తూ బెదిరిస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా క్రాంతి బాబు మాట్లాడుతూ దళిత మహిళా సర్పంచిని అవమానించిన ఉపసర్పంచి మునీంద్రరావుపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

చోరీకేసులో నిందితుడు అరెస్టు

నరసాపురం టౌన్ :నరసాపురం పట్టణంలో ఇటీవల పట్టపగలే ఎస్‌బిఐ బజారు బ్రాంచిలో సిబ్బందిని కత్తితో బెదిరించి రూ.6.50 లక్షలు చోరీ చేసిన కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఎస్‌పి రవి ప్రకాష్ మీడియాకు శనివారం తెలిపారు. ఈ కేసులో నరసాపురం మండలం రుస్తుంబాదకు చెందిన తానేటి సురేషబాబును అరెస్టు చేశామన్నారు. అతని వద్ద నుంచి రూ.6.50 లక్షలు నగదు, కత్తిని స్వాధీనం చెసుకున్నట్లు ఎస్‌పి తెలిపారు.

కరువు, ధరలు, జ్వరాలు.. జనం బెంబేలు..!

ఓపక్క కమ్ముకున్న కరువు ఛాయలు.. పెరుగుతున్న ధరలు జిల్లావాసులను బెంబేలెత్తిస్తున్నాయి. దీనిపై స్పందించాల్సిన పాలకపక్షం మాత్రం జగనన్న ఆరోగ్య సురక్ష, సామాజిక సాధికారత యాత్ర అంటూ ఆర్భాటపు ప్రచారంలో తలమునకలై జనాన్ని గాలికొదిలేసిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చంద్రబాబు విడుదలతో ప్రతిపక్ష టిడిపిలో కొంచెం హుషారు రాగా, ప్రజాపోరాటాల రథసారధి సిపిఎం ప్రజాప్రణాళిక విడుదల చేయడంతోపాటు జనంలో విస్తృత ప్రచారం చేస్తూ ఈ నెల 15న విజయవాడలో నిర్వహించనున్న ప్రజారక్షణ భేరి బహిరంగ సభ జయప్రదానికి కదంతొక్కుతోంది.

ఏలూరు జిల్లాలో వర్షాభావ పరిస్థితులు, పశ్చిమగోదావరి జిల్లాలో సాగునీటి ఎద్దడి కరువు కమ్ముకునేలా చేస్తోంది. పంటలు ఎండి కనీసం కోతకు కూడా పనికిరాని పరిస్థితి ఏర్పడటంతో గేదెలను మేపుతున్న సంగతి తెలిసిందే. చింతలపూడి మండలంలో బీడువారిన పొలంలో రైతుసంఘం నేతలు మోటారు సైకిళ్లు నడిపి నిరసన తెలపగా, పోడూరు మండలంలో ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యాన వాలీబాల్ ఆడి నిరసన తెలిపారు. సమస్య తీవ్రతను ఈ ఘటనలు ప్రతిబింబిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహమూ లేదు. పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా కరువు పరిస్థితులపై జిల్లా అధికారులుగానీని, జిల్లాలోని మంత్రులుగానీ కనీసం సమీక్షించిన దాఖలాల్లేవు. దీంతో కరువు పరిస్థితులు తీవ్రంగా నెలకొన్న చాట్రాయి, చింతలపూడి తదితర మండలాల్లో ఉపాధి లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. దీనిపై ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని అంతా కోరుతున్నారు.

గోరుచుట్టుపై రోకటిపోటులా కరువు పరిస్థితుల నేపథ్యంలో ఆకాశాన్నంటుతున్న ధరలు పేద, మధ్యతరగతి ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. ఉల్లి, టమోటా ధరలే దీనికి నిదర్శనం. ఉల్లి కిలో ధర సెంచరీ దాటుతుందని వ్యాపారులే ఘంటాపథంగా చెబుతుండటం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. దీనిపై అటు ప్రభుత్వం నుంచిగానీ, ఇటు జిల్లాలోని ప్రజాప్రతినిధుల నుంచి కనీస స్పందన లేకపోవడంతో ఇలాగైతే బతికేదెట్టా అని జనం లబోదిబోమంటున్నారు.

ఈ క్రమంలోనే జిల్లాలో వైరల్ జ్వరాలతోపాటు టైఫాయిడ్, డెంగీ విజృంభిస్తుండటం ప్రజలను తీవ్ర వేదనకు గురిచేస్తోంది. వైరల్ జ్వరాలు సోకిన వారు జ్వరం తగ్గినా తీవ్ర నీరసంతో ఇబ్బంది పడుతున్నారు. ఇక డెంగీ నిర్ధారణ పరీక్షలకు సమయం పడుతుండటంతో పరిస్థితి దారుణంగా ఉంటోంది. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో తలమునకలవుతున్న వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది పిహెచ్‌సిల్లో పరిమితంగానే అందుబాటులో ఉంటున్నారు. దీంతో జనం ఆర్‌ఎంపిలను, ప్రయివేటు వైద్యులను ఆశ్రయించి పరీక్షలు చేయించుకుంటున్నారు. దీంతో ఖర్చు తడిసి మోపెడవుతోంది. ప్రజలందరికీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని, మెరుగైన చికిత్స అందించామని పదేపదే గొప్పలు చెప్పుకుంటున్న ప్రజాప్రతినిధులు డెంగీ, టైఫాయిడ్, వైరల్ జ్వరాల నియంత్రణకు, బాధిత ప్రజలకు చికిత్స అందించేందుకు తీసుకుంటున్న చర్యలపై మాత్రం నోరు మెదపకపోవడం గమనార్హం. మధ్యతరగతి కుటుంబీకుల్లో సైతం డెంగీ మరణాలు సంభవిస్తున్నాయంటే జ్వరాల తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ఆర్భాటపు ప్రచారం మానుకుని జిల్లాలో అలుముకున్న కరువు, పెరుగుతున్న ధరలు, విజృంభిస్తున్న జ్వరాలపై అధికార పక్షం, అధికార యంత్రాంగం దృష్టి సారించి అవసరమైన చర్యలు చేపట్టకపోతే రానున్న ఎన్నికల్లో ఫలితాలపై కచ్చితంగా ప్రభావం చూపుతాయని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

ముమ్మరంగా ప్రజారక్షణ భేరి ప్రచార యాత్రలు

ప్రజాప్రణాళిక విడుదల చేసి ప్రజల్లోకి వెళ్తున్న పోరాటాల రథసారధి ప్రజారక్షణ భేరి పేరిట ఈ నెల 15న విజయవాడలో నిర్వహించనున్న బహిరంగ సభ ప్రచార యాత్రలు జిల్లాలో ముమ్మరంగా సాగుతున్నాయి. పశ్చిమగోదావరి జిల్లాలో జిల్లాస్థాయి ప్రచారయాత్రలు తాడేపల్లిగూడెం, ఆకివీడు నుంచి ప్రారంభించి అన్ని మండలాల మీదుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా నేతలు సిపిఎం ప్రజాప్రణాళికను వివరిస్తూ కేంద్రంలోని బిజెపి రాష్ట్రానికి ఏవిధంగా ద్రోహం చేసిందనేది వివరిస్తుండటం జనాన్ని ఆలోచింపజేస్తుంది. దానికి వత్తాసు పలుకుతూ రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం, ప్రతిపక్ష టిడిపి, జనసేన ప్రజలకు ఏవిధంగా అన్యాయం చేస్తున్నాయనేది చెబుతున్నప్పుడు జనం నుంచి మంచి స్పందన లభిస్తోంది. ప్రజారక్షణ భేరిలో భాగంగా రాష్ట్ర జాతా ఈ నెల ఐదో తేదీ రాత్రికి ఏలూరు జిల్లా కుక్కునూరు చేరుకుని, ఆరు, ఏడు తేదీల్లో ఏజెన్సీ మండలాలు, చింతలపూడి, ఏలూరు మీదుగా కృష్ణా జిల్లాలోకి ప్రవేశించనుంది. మరో జాతా ఈ నెల ఏడో తేదీ రాత్రికి చించినాడ చేరుకుని నరసాపురం, పాలకొల్లు, తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరం, ఆకివీడు మీదుగా కృష్ణా జిల్లాలోకి ప్రవేశించనుంది. ఈ జాతాల ప్రచారంతోపాటు 15న విజయవాడలో నిర్వహించనున్న బహిరంగ సభకు పెద్దసంఖ్యలో జనాన్ని సమీకరించేందుకు సిపిఎం శ్రేణులు ప్రజాక్షేత్రంలో ముందుకు కదులుతున్నాయి.

-విఎస్ఎస్‌వి.ప్రసాద్



కళాశాలకు సిమెంట్ బెంచీల బహూకరణ

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు జెసిఐ పాలకొల్లు రైసింగ్ వారు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం ప్రోగ్రాం శనివారం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా కళాశాలకు దాతలు పడాల ప్రసాదం, వజ్ర దంత వైద్యశాల వైద్యులు కావలి మౌని నాలుగు సిమెంట్ బెంచీలను అందించారు. ఈ కార్యక్రమంలో జెసిఐ సభ్యులు మామిడి కౌశిక్, రేపాక మణిదీప్, రేపాక ప్రవీణ్ భాను, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.రాజారాజేశ్వరి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పితాని పరామర్శ

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబ సభ్యులను మాజీమంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ శనివారం పరామర్శించారు. నెగ్గిపూడిలో విద్యావికాస్ స్కూల్ అధినేత సోమేశ్వరరావు మాస్టారు పెద్ద కుమారుడు ప్రణీత్ ఇటీవల హైదరాబాద్లో రోడ్డు ప్రమాదంలో మరణించారు. వనంపల్లిలో కడప అంజనేయులు కడలి వెంకట్రావు కూడా మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను పితాని పరామర్శించారు. ఆయన వెంట ఆచంట జెడ్పిటిసి సభ్యులు ఉప్పలపాటి సురేష్బాబు, నెగ్గిపూడి గ్రామ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా రక్షణభేరి సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - గణపవరం

సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి బి.బలరాం పిలుపునిచ్చారు. శనివారం పిప్పర వాసవీ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరుగుతున్న పార్టీ రాజకీయ శిక్షణా తరగతుల్లో బలరాం మాట్లాడారు. ఈ తరగతులకు పార్టీ నాయకులు పి.గోవిందు ప్రిన్సిపల్గా వ్యవహరించారు. ఈ తరగతుల్లో పార్టీ సిద్ధాంతాలు, వివిధదశలు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు బోధించారు. పార్టీ సభ్యుల పని, పార్టీ నిర్మాణం అనే అంశంపై బలరాం బోధించారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి ఇ.నరసింహామూర్తి మాట్లాడుతూ విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరి సభకు మండలం నుండి అధిక సంఖ్యలో సభ్యులు హాజరవుతారన్నారు. మహాసభ జయప్రదానికి గ్రామాల నుండి ప్రజలను పెద్దఎత్తున సమీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు ఎం.వెంకటారావు, చిన్నం చిన్నరాగేశ్వరరావు, గుత్తుల శ్రీను, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

ఐక్యంగా టిడిపి గెలుపునకు కృషి

ప్రజాశక్తి - ఆచంట

అందరూ ఐక్యంగా ఉండి, రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపునకు కృషి చేయాలని పార్టీ మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. ఆచంట నియోజకవర్గ స్థాయిలో ఆచంట కమ్మ సంఘం కళ్యాణ మండపంలో కమ్మ ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. ముందుగా ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పితాని మాట్లాడుతూ తమ స్వార్థ ప్రయోజనాల కోసం మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబును అక్రమ కేసుల్లో ఇరికించి జైలు పాలు చేయడం అన్యాయమన్నారు. టిడిపికి రోజురోజుకూ పెరుగుతున్న ప్రజాభిమానాన్ని ఓర్వలేక వైసిపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. ఇకనుంచి వారి ఆటలు సాగవన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని ఓడించడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు ఉప్పలపాటి సురేష్ బాబు, కమ్మ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని పలుగ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆర్డిఓ ఎం.అచ్యుత్ అంబరీష్ శనివారం సందర్శించారు. శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ఏ విధంగా జరుగుతుందో పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్ జి.అనితకుమారి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

జగనన్న ఇళ్లు త్వరగా పూర్తిచేయండి

ప్రజాశక్తి - పెనుమంట్ర

జగనన్న ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణాలు వేగవంతం చేసి, బిల్లులు పూర్తిచేసుకోవాలని ఎంపిడిఒ పి.పద్మజ అన్నారు. పోలమూరులో జగనన్న లబ్ధిదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ 147 మంది లబ్ధిదారులకు 73 మంది మాత్రమే ఇళ్లు ప్రారంభించారని, వీరిలో 40 మంది మాత్రమే ఇళ్లు పూర్తిచేసుకున్నారన్నారు. మిగిలిన వారు త్వరితగతిన పూర్తిచేసుకోవాలని, ఎన్నికల కోడ్ వచ్చేనాటికి బిల్లులు పూర్తిచేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ మల్లేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి పి.శేఖర్బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీ సేవలు ఆదర్శం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

గృహ నిర్మాణ శాఖలో 33 ఏళ్లపాటు విశేష సేవలందించిన జిల్లా గృహ నిర్మాణ శాఖ సహాయక మేనేజరు టి.ఆర్.ఎం.గాంధీ సేవలు ఆదర్శనీయమని హౌసింగ్ పీడీ డాక్టర్ ఆర్ఎస్.ఆనంద్కుమార్ అన్నారు. స్థానిక పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశ మందిరంలో శుక్రవారం రాత్రి గాంధీ ఉద్యోగ విరమణ సందర్భంగా దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని, కానీ సర్వీసులో మంచి సేవలను అందించినప్పుడే వారికి సంతృప్తి అని, జూనియర్లు వారి సేవలను ఆదర్శంగా తీసుకుని మంచి సేవలు అందించడానికి మంచి అవకాశం కలుగుతుందన్నారు. 33 ఏళ్ల సర్వీసులో గాంధీ నిత్యం చిరునవ్వుతోనే విధులు నిర్వహించేవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇఇ బి.వెంకట రమణ, డిఇలు జి.పిచ్చియ్య, పి.శివరామరాజు, సహాయక ఇంజినీర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ఉద్యోగ అవకాశం
ఆఫీసు అసిస్టెంట్
ఏలూరు కేంద్రంగా పనిచేయుటకు కావలెను.
విద్యార్హత:
ఏదైనా డిగ్రీ/ఇంటర్ పూర్తిచేసి కంప్యూటర్పై అవగాహన కలిగి ఉండాలి.
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
యాడ్స్ డిజైనర్:
ఏలూరు కేంద్రంగా పనిచేయుటకు కావలెను.
విద్యార్హత: ఏదైనా డిగ్రీ/ఇంటర్ పూర్తి చేసి,
తెలుగు, ఇంగ్లీషు టైపింగ్ వచ్చి పేజ్మేకర్/క్వార్క్ ఎక్స్ప్రెస్,
ఫోటోషాప్లలో ప్రావీణ్యం ఉన్నవారికి ప్రాధాన్యత.
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును
ఆసక్తి గలవారు పూర్తి వివరాలతో బయోడేటాను మెయిల్ చేయండి
wgpraja@gmail.com
సంప్రదించాల్సిన నెంబర్లు 94900 99177, 94900 99186

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

పెర్కిపాలెం తాగునీటి చెరువు కలుషితం

పసరుదేరిన తాగునీటి చెరువు

ప్రజాశక్తి - వీరవాసరం

పెర్కిపాలెంలో రొయ్యల చెరువుల నుండి విడుదల చేస్తున్న వ్యర్థాల వల్ల తాగునీటి చెరువు కలుషితమవుతుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ ఆయా చెరువుల యాజమాన్యాలపై నేటికీ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. సుమారు రెండు వేల మంది నివసిస్తున్న పెర్కిపాలెం పంచాయితీకి చెందిన తాగునీటి చెరువు పక్కనే వీరవాసరం పశ్చిమ పంట కాలువ, దాన్ని ఆనుకుని రొయ్యల చెరువులున్నాయి. దీంతో రొయ్యల చెరువుల వ్యర్థాలు నేరుగా పంట కాలువలోకి వదలడంతో ఆ నీరు పక్కనే ఉన్న తాగునీటి చెరువులోకి చేరుతున్నాయి. దీంతో తాగునీరు కలుషితమవుతోంది. ఇదే పంట కాలువ ద్వారా వీరవాసరం, నందమూరుగరువు, బాలేపల్లి, వడ్డిగూడెం, తలతాడితిప్ప, బొబ్బనపల్లి, మేంటేపూడి, మత్స్యపురి గ్రామాలకు చెందిన తాగునీటి చెరువులకు

రొయ్యల చెరువులే కారణం ..!

తాగునీరు నింపుకోవాల్సి ఉంది. ఈ విషయమై మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా రొయ్యల చెరువుల యజమానులకు అనుకూలంగా వ్యహరిస్తున్నట్లు ఫిర్యాదుదారులు గుడిసె శివకృష్ణ, పంద్రాక జీవరత్నం తెలిపారు.

తాగునీటి కలుషితానికి కారణమవుతున్న రొయ్యల చెరువులపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. అనుమతులు లేని రొయ్యల చెరువులపై చర్యలు తీసుకోవడానికి అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో సమాధానం చెప్పాలని ఫిర్యాదుదారులు కోరుతున్నారు. గ్రామంలో తాగునీటి చెరువు కలుషితమవడంతో సుదూరంలో ఉన్న వేరే గ్రామాలకు వెళ్లి నీరు కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితిని ఎదుర్కొంటున్నామన్నారు. గ్రామంలో అనేక మంది పేదలు పంచాయతీ సరఫరా చేస్తున్న కలుషిత నీరు తాగి అనారోగ్యం పాలవుతున్నా పట్టించుకున్న వారు లేరని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఈ సమస్యపై దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

విద్యారంగ అభివృద్ధికి తొలి ప్రాధాన్యత

జిల్లాపరిషత్ చైర్పర్సన్ పద్మశ్రీ

పెద్దతాడేపల్లి గురుకుల పాఠశాల సందర్శన

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

విద్యారంగ అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం తొలిప్రాధాన్యతిస్తుందని ఉమ్మడి జిల్లాపరిషత్ చైర్పర్సన్ గంటా పద్మశ్రీ అన్నారు. పెద్ద తాడేపల్లిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆమె శనివారం సందర్శించారు. పాఠశాలలో ప్రతీ తరగతి గదిని ఆమె సందర్శించి, విద్యార్థుల క్షేమ సమాచారం, అవసరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లా డుతూ సిఎం జగన్ కృషితో రాష్ట్రంలో విద్యారంగం ఎంతగానో అభివృద్ధి సాధించిందన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ బి.రాజా రావు, పాఠశాల సిబ్బంది పద్మశ్రీ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పిటిసి సభ్యులు ముత్యాల ఆంజనేయులు, ఎంపిడిఒ ఎం.విశ్వనాథం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న క్లబ్ ప్రతినిధులు

గుండె వ్యాధిగ్రస్తునికి వాకర్స్ క్లబ్ సాయం

ప్రజాశక్తి - పాలకొల్లు

ఆపన్నులను ఆదుకోవడంలోనే ఆనందం ఉంటుందని, నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి ప్రతిఒక్కరూ సాయపడాలని వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షులు తటవర్తి సుధాకర్ అన్నారు. ఆకివీడు పట్టణానికి చెందిన గొర్రెల శ్రీనివాస్ గుండె జబ్బుతో బాధపడుతూ మందులు కొనుగోలు చేయలేని స్థితిలో ఉన్నాడు. సామాజిక మాధ్యమాల ద్వారా విషయం తెలుసుకుని వాకర్స్ క్లబ్, పాలకొల్లు వారిని సంప్రదించడంతో క్లబ్ అధ్యక్షులు క్లబ్ తరపున పాలకొల్లులో రూ.ఐదు వేలు విలువైన మందులను అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమాశంకర్, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, జివిఎస్విఆర్ పాఠశాల హెచ్ఎం ఆర్.భవానీప్రసాద్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - ఆచంట

రానున్న ఖరీఫ్ సీజన్కు సంబంధించి ధాన్యం సేకరణలో లోపాలు లేకుండా కొనుగోలు కేంద్రాల సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని తహశీల్దార్ సుబ్రహ్మణ్యం ఆదేశించారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలుపై సిబ్బందికి సాంకేతిక శిక్షణ ఇచ్చారు. ఈ నెల రెండో వారం నుంచి అన్నిచోట్లా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమవుతాయని, వ్యవసాయ శాఖ సహకార సంఘాల సిబ్బంది, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది సిద్ధంగా ఉండాలని తహశీల్దార్ సుబ్రహ్మణ్యం ఆదేశించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ విస్తరణాధికారి బి.నాగరాజు మాట్లాడుతూ కొనుగోళ్లు పాతపద్ధతిలోనే కొనసాగుతాయని, రైతులకు ఇబ్బంది లేకుండా తమ సిబ్బంది, రైతు భరోసా కేంద్రాల వద్ద తగినన్ని గోనె సంచులు సిద్ధంగా ఉంచామన్నారు. నాణ్యతా ప్రమాణాలు సక్రమంగా పాటిస్తూ అవతవకలకు పాల్పడకుండా ధాన్యం కొనుగోలు వేగవంతంగా నిర్వహించాలని రైతులకు ఎలాంటి సమస్య ఎదురైనా స్థానిక అధికారులకు తెలియజేయాలని, ఉన్నతాధికారుల సూచన మేరకు కొనుగోళ్లు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి నాణ్యత ప్రమాణాల కొలమానాలపై సివిల్ సప్లయిస్ సాంకేతిక నిపుణులు కె.ప్రశాంత్, కె.జాన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నరసింహప్రసాద్, విఆర్ఒలు, విఆర్ఎలు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి : తోట

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పట్టణంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం సాగింది. టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలను వివరిస్తూ లబ్ధిదారులను ఆన్లైన్లో నమోదు చేశారు. స్థానిక 34వ వార్డు, అల్లూరి సీతా రామరాజునగర్లోని క్లస్టర్ ఇన్ఛార్జి భూపతిరాజు బుజ్జిరాజు, యూనిట్ ఇన్ఛార్జి డి.వి.సత్య నారాయణరాజు పర్యవేక్షణలో అపార్ట్మెంట్ల వాచ్మెన్లకు, మధ్యతరగతి పేద ప్రజలకు పథకాల బ్రోచర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తోట సీతా రామలక్ష్మీ మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల ముందు నవరత్నాలతో పేదలను ఆదుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చక మాట మార్చి మాడమ తిప్పి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు విజయం ఖాయమని, మహిళలకు ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్ఛార్జి భూపతిరాజు బుజ్జిరాజు, యూనిట్ ఇన్ఛార్జి డి.వి.సత్యనారాయణ రాజు, బూత్ ఇన్ఛార్జులు డివిఎస్.లక్ష్మి, వి.గురుమూర్తి, కొల్లేపర శ్రీనివాసరావు, టి.బాలయ్య, శ్రీనివాస్, లక్ష్మీనాగప్రకాష్ పాల్గొన్నారు.

రోగులకు పండ్లు ఆహారం అందజేత

ప్రజాశక్తి - పాలకొల్లు

స్వచ్ఛసేవా భారత్ ట్రస్టు ఆధ్వర్యంలో రావూరి సుధ పుట్టినరోజు సందర్భంగా శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పేదలకు ఆహారపొట్లాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం పట్టణ అధ్యక్షులు గవర పవన్ నాయుడు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువకూడదు

తాడేపల్లిగూడెం:అమరవీరుల త్యాగాలు, వారి పోరాట పటిమను మరువకూడదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మామిడి దానవరప్రసాద్ పిలుపునిచ్చారు. ఈనెల ఒకటో తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకూ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా శనివారం జగన్నాథపురంలో జరిగిన సభలో దాన వరప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.దుర్గారావు, ఎం.సత్తిపండు, నాగరాజు, మంచాల శ్రీనివాస్, దువా దానయ్య, ఎస్.కొండయ్య, కోటి, గుణ్ణం ప్రసాద్, సురేష్, కె.సత్తియ్య పాల్గొన్నారు.

అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం

నరసాపురం టౌన్:నరసాపురం చైతన్య ఆసుపత్రి నిర్వాహకులు, సీనియర్ వైద్యులు డి.కృష్ణచైతన్య క్లిష్టతరమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసి ఒక వృద్ధురాలి ప్రాణాన్ని కాపాడారు. నరసాపురం మండలం ఎల్బి చర్ల గ్రామానికి చెందిన సోమాలమ్మ(65) కడుపులో కణితి ఉండటంతో గుంటూరు మంగళగిరి ఆసుపత్రిలో శస్త్ర చికిత్సను చేయించుకుని తన ఇంటికి వచ్చిందన్నారు. సోమాలమ్మకు శస్త్ర చికిత్సకు వేసిన కుట్లు విడిపోయి పేగులు బయటకు రావడంతో మంగళగిరి ఆసుపత్రికి వెళ్లగా అక్కడి వైద్యులు సరిచేసి కుట్లు వేసి పంపారు. ఇంటికి వచ్చిన వారం రోజులకు మళ్లీ కుట్లు విడిపోయి పేగులు బయటకు వచ్చాయి. చావుబతుకుల మధ్య ఉన్న ఆమెను నరసాపురం చైతన్య ఆసుపత్రికి బంధువులు తీసుకెళ్లారు. సుమారు మూడు గంటల పాటు క్లిష్టమైన శస్త్ర చికిత్సను కృష్ణ చైతన్య పూర్తిచేశారు. రెండు అడుగుల మేర అతుక్కుని పాడైన పేగులను సరిచేశారు. చెడిపోయిన చిన్న పేగును తీసివేసి యథావిధిగా మంచి పేగుకి అతికించారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తిచేసి సోమాలమ్మను కాపాడిన కృష్ణచైతన్యకు ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మావుళ్లమ్మకు బంగారం విరాళం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

మావుళ్ళమ్మ అమ్మవారికి పట్టణానికి చెందిన పోకనాటి సత్యవతి 16 గ్రాముల బంగారం విరాళంగా అందించారు. ఆలయ ఇఒ యర్రంశెట్టి భద్రాజీకి శనివారం ఈ బంగారం అందచేసినారు.

రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

ఉండి:అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని డిసిసిబి ఛైర్మన్, ఉండి నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జి పివిఎల్.నరసింహారాజు అన్నారు. యండగండి సచివాలయ పరిధిలోని ఐదు రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో శనివారం నరసింహారాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గోగులమండ చిన్న కృష్ణమూర్తి, ఉపసర్పంచి పెన్మెత్స జగ్గరాజు, ఎంపిటిసి దత్తాల సుజాత రాణి పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలి

పోడూరు:ఈనెల ఎనిమిదో తేదీన పాలకొల్లులో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రకు యువత అధిక సంఖ్యలో తరలి రావాలని వైసిపి మండల కన్వీనర్ పితాని సత్యనారాయణ(చిన్న) పిలుపునిచ్చారు. మట్టపర్రు గ్రామంలో సామాజిక సాధికార బస్సుయాత్రపై శనివారం ఆయన పర్యటించి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

రీసర్వేపై గ్రామసభ

ఉండి:భూమి కొలతల్లో తేడా ఉండకూడదనే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూ రీ సర్వే చేపడుతుందని గ్రామ సర్పంచి దాసరి వెంకటకృష్ణ అన్నారు. శనివారం వాండ్రం గ్రామ సర్పంచి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో భూ రీ సర్వే పూర్తయిందని, ఏదైనా పొరపాట్లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటతాతనాయుడు, విఆర్ఒ సైదాడ చిన్నారావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనలో ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

అవినీతిని అరికట్టడంలో ప్రజలందరూ సహకరించాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజనల్ హెడ్ ఆర్.దివాకర్ అన్నారు. శనివారం స్థానిక కెజిఆర్ఎల్ ఫార్మసీ కళాశాలలో విజిలెన్స్ చైతన్య వారోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దివాకర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజిలెన్స్ ఎవర్నెస్ వీక్ని సమాజంలో అన్ని తరగతుల వారికి నిర్వహిస్తుందన్నారు. అనంతరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజిలెన్స్ ఆఫీసర్ ఎస్.రమేష్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ నిర్మల జ్యోతి ఈ వారోత్సవాల ప్రణాళికను వివరించారు. అనంతరం అవినీతి నిరోధక ప్రతిజ్ఞ, విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, బి ఫార్మసీ కళాశాల ఇన్ఛార్జ్ ప్రిన్సిపల్ కెనిర్మల, అసిస్టెంట్ ప్రొఫెసర్ జాకబ్, బ్యాంక్ అధికారులు పీయూష్ కుమార్ పాల్గొన్నారు.

పెనుమంట్ర:వ్యవసాయ పరిశోధన సంస్థ, పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో మార్టేరు వ్యవసాయ పరిశోధనా స్థానంలో శనివారం విజిలెన్స్ అవేర్నెస్ వీక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సిఐ జివివి.నాగేశ్వరరావు, వ్యవసాయ పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రామభద్రరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

నివాసయోగ్యమైన భూములివ్వాలి : టిడిపి

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

నివాసయోగ్యమైన భూములనే జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు అందించాలని ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని 27 గ్రామాల పేదలకు, మహిళలకు 20 కిలోమీటర్ల దూరంలో నివాసయోగ్యం కానీ ముంపులో సెంటు పట్టా ఇచ్చి ప్రభుత్వం మోసం చేసిందని నిరసిస్తూ, మాజీ ఎంఎల్సి అంగర రామ్మోహన్ పాదయాత్ర చేపట్టారు. పూలపల్లి వై జంక్షన్ నుండి శివదేవుని చిక్కాల గ్రామంలోని జగనన్న కాలనీ ముంపు భూమి వరకూ సుమారు 15 కిలోమీటర్లు ఈ పాదయాత్ర సాగింది.. తొలుత అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి పాదయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ నిమ్మల మాట్లాడుతూ పేదలకు 20 కిలోమీటర్ల దూరంలో నివాసయోగ్యం కానీ ముంపులో స్థలం ఇచ్చి మోసం చేశారన్నారు. అనంతరం మాజీ ఎంఎల్సి రామ్మోహన్, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌరు నాయుడు, రోజా రమణి, బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెంలో జివి మాల్ ప్రారంభం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

జివి మాల్ రాకతో తాడేపల్లిగూడేనికి కొత్తశోభను సంతరించుకుందని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని వైఎస్ఆర్ రోడ్డులో ఆర్టిసి బస్టాండ్ పక్కన ఏర్పాటు చేసిన జివి మాల్ను కొట్టు సత్యనారాయణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జివి మాల్ అధినేతలు ఉమామహేశ్వరరావు, వాసు, మధు తదితర యాజమాన్య ప్రతినిధులు మంత్రులకు జివి మాల్ విశిష్టతలను, వివిధ అంతస్తులలో ఏర్పాటు చేసిన విభాగాల గురించి వివరించారు. ఈ సందర్భంగా కొట్టు సత్యనారాయణ మాట్లాడారు. వాణిజ్యపరంగా అభివృద్ధి చెందిన తాడేపల్లిగూడెంలో మాల్స్ ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం వాణిజ్యపరంగా మరో అడుగు ముందుకు వేసిందన్నారు. త్వరలో తణుకులో కూడా ఏర్పాటు చేస్తుండటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ శ్రీకనకదుర్గ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు మారం వెంకటేశ్వరరావు, తాడేపల్లిగూడెం శ్రీఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చెన్ననాగేంద్రరావు పాల్గొన్నారు.

అలరించిన అనసూయ

జివి మాల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన అందాల తార అనసూయ అందరినీ అలరించారు. ఆమె రాకతో సందడి వాతావరణం నెలకొంది. యువత కేరింతలు కొట్టారు

జగనన్న కాలనీల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభం

ప్రజాశక్తి - కాళ్ల

జగనన్న ఇళ్ల కాలనీల్లో ప్రభుత్వమే విద్యుత్ సరఫరా కల్పిస్తుందని ఉండి నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జి, డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహారాజు అన్నారు. ఏలూరుపాడు, కాళ్ల గ్రామాల్లో జగనన్న కాలనీల్లో ఏర్పాటు చేసి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఆయన శనివారం ప్రారంభించారు. ఏలూరుపాడులో 00కెవి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ రూ.16 లక్షలతో నిర్మించామన్నారు. కాళ్ల జగనన్న కాలనీలో రూ.20 లక్షలతో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఎఇ పి.రాంబాబు, ఏలూరుపాడు సర్పంచి భూపతిరాజు జగ్గరాజు, ఎంపిపి శిరీషవిశ్వనాథరాజు, ఎంపిటిసి చిన్నాపరపు రాంబాబు, మంతెన రామకృష్ణంరాజు, బి.అదియ్య పాల్గొన్నారు.

కోతల్లేని విద్యుత్ సరఫరానే లక్ష్యం : పివిఎల్

ఉండి:ప్రజలకు కోతల్లేకుండా నిరంతర విద్యుత్ను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డిసిసిబి ఛైర్మన్, ఉండి నియోజకవర్గ వైసిపి ఇన్ఛార్జి పివిఎల్.నరసింహారాజు అన్నారు. శనివారం మండలంలోని యండగండిలో రూ.నాలుగు కోట్ల 70 లక్షల వ్యయంతో నిర్మించబోయే విద్యుత్ సబ్ స్టేషన్ శంకుస్థాపనలో నరసింహరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహరాజు మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు విద్యుత్ అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ను అందించడానికి మండలంలో మరో నాలుగు సబ్ స్టేషన్లు ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గోగులమండ చిన్న కృష్ణమూర్తి, ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, గ్రామ ఉప సర్పంచి పెన్మెత్స జగన్నాథరాజు, ఎంపిటిసిలు దత్తాల సుజాతరాణి, నిమ్మల కేశవ కుమార్, నాయకులు రణస్థల మహంకాళి, సుందర్కుమార్, విద్యుత్ సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

పాస్పోర్ట్ పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, ఇరగవరం మండలం, రేలంగి గ్రామానికి చెందిన మర్లపూడి కుమారి పాస్పోర్ట్ నెం.S8813373 రేలంగి గ్రామం నుండి తణుకు టౌన్కు వెళ్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్కు అందజేయగలరు.

మర్లపూడి కుమారి
భర్త: రమేష్, డో.నెం.19-194,
రేలంగి గ్రామం, ఇరగవరం మండలం,
ప॥గో॥ జిల్లా. సెల్: 63053 19197

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో :: తాడేపల్లిగూడెం
E.P.No.41/2023
in O.S.No.157/2016

Between:
Karri Daana Reddy ...D.H.R
AND
Katam Radha Krishna, S/o. Gavarayya, Near Ayyappa Vilas, Palabuchiyya Street, Tadepalligudem. ...J.D.R

ఈ నెంబరు ఈ.పి.గ్రంధములో శ్రీ కోర్టు వారు ఆర్డరు 21 రూల్ 22 క్రింద నోటీసును పంపించినప్పటికీ మీరు తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నందున శ్రీ కోర్టు వారు Through Substitute ద్వారా పేపరు పబ్లికేషన్ ఆర్డరు 21 రూల్ 22 నోటీసు ఆర్డరు వేసినందున ఈ పబ్లికేషన్ ద్వారా నోటీసు అమలు నిమిత్తం **ది.04-12-2023వ తారీకున ఉదయం గం॥10:30 ని॥ల లగాయితు పై కోర్టులో హాజరు కావలెను. లేని ఎడల పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.**

THOTA RAMBABU
Advocate, Vijaya Towers,
తాడేపల్లిగూడెం, Tadepalligudem.
04-11-23. Cell: 98483 77437

దావా సమను
మహారాజశ్రీ పాలకొల్లు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 92/2018

Between:
గుండాబత్తుల వెంకటేశ్వరరావు ...వాది
VS
యెగుళ్ళ లక్ష్మి సౌజన్య ...ప్రతివాది

TO: Yegulla Lakshmi Sowjanya, D/o. Ganga Rao, C/o. Ganesh Medical Shop, Yadlabazar, Palakol-534 260, W.G.Dist.

పై నెంబరు దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు సమనులు పంపించినప్పటికి దావా సమనులు అమలు జరిగి వుండలేదు. కావున పై నెంబరు దావా వాయిదా రోజున అనగా **ది. 27-11-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరు అయ్యి మీవాదన దాఖలు చేసుకొనవలెను.** లేని ఎడల మీ పరోక్షములో దావా తీర్మానం చేయబడును అని ఇందుమూలముగా తెలియచేయడము అయినది.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
జి.వి.సుబ్బారావు
పాలకొల్లు, అడ్వకేట్, పాలకొల్లు.
04-11-23. సెల్: 98494 18841

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి
ప॥గో॥జిల్లా :: ఏలూరు
ఐ.ఎ.నెం. 191/2023
ఓ.యస్.నెం. 26/2010

Between:
తంగెళ్ళ వెంకటరాంబాబు మరియొక్కరు ...పిటీషనర్లు /వాదులు
మరియు
ఉప్పాల కళ్యాణి వగైరాలు ...రెస్పాండెంట్లు

పిటీషనర్లు /వాదులు దాఖలు చేసిన పబ్లికేషన్

పై నెంబరు గల పిటీషనులో రెస్పాండెంట్లు 15 మరియు 16 వారలు అయిన 15) రాయంకుల సత్యవతి, భర్త: లేటు సోభనాద్రి, 16) రాయంలకుల శ్రీహరి, తండ్రి: లేటు సోభనాద్రి, డో.నెం. 3-354, ధర్మాజిగూడెం, లింగపాలెం మండలం, ఏలూరు జిల్లా వారికి పై నెంబరు గల పిటీషనులో **ది.09-11-2023వ తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టులో స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చును.** లేని ఎడల సదరు పిటీషను ఏకపక్షమున తీర్మానం చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఆవుల జగన్మోహనరావు
ఏలూరు, **పుప్పాల రామకృష్ణ**
04-11-23. అడ్వకేట్స్, ఏలూరు

శ్రీ కోర్టు వారి పత్రికా ప్రకటన
In The Court Of The 1st Addl. Junior Civil Judge :: Tanuku
O.S.No. 293/2022

Between:
Burugupalli Ramachandra Rao ...Plaintiff
AND
Shaik Abdul Kareem ...Defendant

TO: Shaik Abdul Kareem, S/o. Shaik Ahmad, Business, Hindustan Agarbathi, Suryalayam Veedhi, Tanuku.

పై నెంబరు గ్రంధంలో వాది మీపై ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం పై దావా చేసినారని అందులో ప్రతివాది అయిన మీరు అనేకసార్లు శ్రీ కోర్టు వారు మీకు కోర్టు ద్వారానూ, తపాలా ద్వారానూ మీకు పంపించిన దావా సమన్లను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోకుండా కాలయాపన చేసిన కారణంగా సదరు శ్రీ కోర్టు వారు ఇందుమూలముగా సదరు దావా సమన్లను ఈ పత్రికా ప్రకటన ద్వారా దావా సమన్లు ఆర్డరు చేసినందున, సదరు పై నెంబరు గ్రంధము **ది.07-11-2023వ తేదీన మీహాజరు నిమత్తం వాయిదా అయియున్నదని ఆరోజున మీరు వ్యక్తిగతముగా కాని, మీప్లీడరు గారి ద్వారా గాని ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు కావలెనని,** లేనిచో పై నెంబరు గ్రంధము మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు ఆర్డరు చేయుదురని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

వాయిదా : ది.07-11-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వేములపల్లి సుదర్శన శ్రీనివాసరావు
తణుకు, అడ్వకేట్, తణుకు.
04-11-23. సెల్: 94906 29829

In the Court of the Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 61/2023

Between:
Plaintiffs:
1) Nuli Seetha Mahalakshmi
2) Nuli Sai Kanaka Harsha Praneeth
(Represented by GPA Holder Nuli Lakshmana Swamy)
AND
Defendants:
1) Karmuri Naga Venkata Ram Kumar, S/o. Venkata Ratnam, D.No. 7-53, Illaparru Road, Siddhantham.
2) Karmuri Naga Venkata Satya Murali Pavan Kumar, S/o. Naga Venkata Ram Kumar, D.No. 7-53, Illaparru Road, Siddhantham.
3) Karmuri Naga Venkata Satya Durga Sai Teja, S/o. Naga Venkata Ram Kumar, D.No. 7-53, Illaparru Road, Siddhantham.
4) Pampana Maheswari, W/o. Srinivas, D.No. 1-9, Rapaka, Iragavaram Mandal, W.G.Dt.,

వాది తరపున వేయించిన ప్రకటన

పై నెంబరు దావాలో వాదులు వారి తరపున మరియు 1వ ప్రతివాది యితర Creditors తరపున Representative Capacity లో 4వ ప్రతివాది పేర 1 to 3 ప్రతివాదులు వ్రాసిన ది. 2-5-2022వ తేదీన క్రియ దస్తావేజు చెల్లదని డిక్లేర్ చేయించి 1వ ప్రతివాది యొక్క యితర Creditors మరియు వాదులు సదరు ఆస్థిపై ప్రొసీడ్ అయి వారి బాకీలు వసూలు చేసుకొనుటకు హక్కు కలదని దావా వేసినారు. 1 to 3 ప్రతివాదులు దావా సమన్లు తీసుకొనకుండా Evade చేయుచున్నారు. అందువలన యీ పబ్లికేషన్ తేదీ లగాయితు నెల రోజులలోగా 1 to 3 ప్రతివాదులు పై కోర్టు వారి ఎదుట హాజరై Vakalat దాఖలు చేయించని యెడల పరోక్షమందు తీర్మానించబడును.

తణుకు **డి.రాధ**
ది.05-11-2023 అడ్వకేటు, తణుకు